క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం



కోస్గి: గుండుమాల్ మండల పరిధిలోని బలభద్రాయపల్లిలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. చత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన యశోద ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన శిబిరంలో ఉచితంగా షుగర్, బీపీ, పలు రకాల రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. మొత్తం 450మందికి పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు సంజీవరెడ్డి, బాలకిష్టప్ప, రాంచంద్రయ్య, బాల్‌రెడ్డి, వెంకట్రాములు, నర్సింహారెడ్డి, పవన్, చందు, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆఫ్‌బీమా అధ్యక్షుడు అంబాదాస్‌రావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. శిబిరంలో 30మందికి పరీక్షలు చేయగా 20మందికి మధుమోహం ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వారికి ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అంబాదాస్, అనుగోండ శ్రీనివాసులు, రమేష్ రావు, చంద్రకాంత్‌గౌడ్, పృధ్వీరాజ్, అంజన్‌ప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ కమిటీ ఎన్నిక

ఊట్కూరు: మండలంలోని పొల్కూరులో సోమవారం విశ్వహిందూ పరిషత్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలీస్ పటేల్ లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లప్ప, కార్యదర్శి నవీన్‌కుమార్, బాలప్ప, బజరంగ్‌దల్ ప్రముఖ రాజేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్ తనిఖీ



ఊట్కూరు: మండలంలోని అవుసలోనిపల్లిలో సోమవారం హనుమాన్ సాయి ఫర్టిలైజర్ షాప్‌ను వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి తనిఖీ చేశారు. షాపులో ఉన్న స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దుకాణం నడిపించాలని నిర్వాహకులకు సూచించారు.

అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మక్తల్: మండలంలోని చిట్యాలలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆటో అంజి, ఉపాధ్యక్షుడిగా మోహన్, కార్యదర్శి అంజి, ప్రధాన కార్యదర్శి ఎర్రనర్సింహ, కోశాధికారి తిక్కనరేష్, సహాయ కార్యదర్శులు ములింటి నరేష్, చిన్న అంజప్పలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానం చేశారు.

శివస్వాములకు పండ్ల పంపిణీ

నారాయణపేట రూరల్ : శివమాలాధారులకు సోమవారం స్థానిక శివలింగేశ్వర దేవస్థానం ట్రస్ట్ అధ్యక్షుడు గందె రవికాంత్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్కంచి రవి, మధుసూదన్‌రెడ్డి, ఆవుటి రవికుమార్, నాగభూషణం, మల్లికార్జున్, శశిధర్‌రెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

దామరగిద్ద: మండల కేంద్రంలోని వివిధ అభివృద్ధి పనులకు గాను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్‌రెడ్డి చొరవతో రూ. 71 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈమేరకు.. పార్టీ మండల అధ్యక్షుడు ఈదప్ప, శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మణ్, ఖాజా, రఘు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయడంపై సంతోషం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

నారాయణపేట రూరల్: పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని శ్రీసాయి ఆస్పత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గందె కార్తిక్ తెలిపారు. గుండె, నరాలు, బీపీ, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖ వైద్యులు శ్రీకాంత్, ప్రణయ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

అలసందలు క్వింటా రూ.8,121

నారాయణపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం అలసందలు క్వింటా గరిష్టంగా రూ.8,121, కనిష్టంగా రూ.7,929 ధర పలికాయి. అలాగే, పెసర గరిష్టంగా రూ.8,712, కనిష్టంగా రూ.8,361, వేరుశనగ గరిష్టంగా రూ.6,269, కని ష్టంగా రూ.4,055, జొన్నలు గరిష్టంగా రూ. 5,1 60, కనిష్టంగా రూ.2,410,ఎర్ర కందులు గరిష్టంగా రూ.10,429, కనిష్టంగా రూ.9,559, తెల్ల కందులు గరిష్ఠ, కనిష్ఠంగా రూ.10,401 ధరలు పలికాయి.

అడుగంటుతున్న జలం

- పెరుగుతున్న ఎండలు
- అడుగంటుతున్న బోర్లు
- వ్యవసాయ బోర్లలో తగ్గిన నీరు
- పంటలకు సరిపడని సాగునీరు
- వేలాది మంది రైతులు 12500 ఎకరాల్లో వరిసాగు



బోరులో నీళ్లు తక్కువగా పోస్తున్న బోరు (ఫైల్)



గడిముస్కన్‌పల్లిలో బోరు ఇంకిపోయి బీటలు వారిన వరిపంట (ఫైల్)

దామరగిద్ద: ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతన్నకు ఈ యాసంగి సాగులో ఆదిలోనే నీటికష్టాలు మొదలయ్యాయి. ఈ ఏడాది సాధారణ వర్షాలు మాత్రమే కురియడంతో యాసంగి పంటల సాగులో ప్రధానంగా వరిసాగు రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. వర్షాకాలంలో ఎడతెరిపి లేని సాధారణ వర్షాలతో పంటలైన పత్తి, కంది, మొక్కజొన్న వంటి పంటలు దెబ్బతిన్నాయి. కాగా యాసంగి పంటలపై ఆశలు పెంచుకున్న రైతన్నలు వరిపంటను ఆచితూచి పంటల విస్తీర్ణాన్ని తగ్గించుకున్న పంటలు సాగు చేసిన రెండు నెలలకే నీటికష్టాలు వెంటాడుతున్నాయి. సాగునీరు సరిపడదన్న అనుమానంతో పంటల విస్తీర్ణాన్ని తగ్గించుకున్న మరో 45రోజుల్లో పంట చేతికందుతుందన్న తరుణంలో తగ్గుతున్న భూ గర్భజలాలు, పెరుగుతున్న ఎండల కారణంగా ప్రధాన సాగునీటి వనరులైన వ్యవసాయ బోర్లలో దాదాపు 50శాతం బోర్లలో నీటి మట్టం తగ్గుముఖం పట్టింది. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు సాగు వ్యయంతో ఎకరాకు 20వేలకు పైగా పెట్టు బడులు పెట్టిన రైతులకు సాగునీటి కొరతతో పంటలకు నీరందక పోవడంతో పంట చేతికందుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు.

12500 ఎకరాల్లో వరి సాగు..

మండలంలో గత ఖరీఫ్ 14వేల ఎకరాల్లో సాగుచేయగా సాధారణ వర్షాలతో భూ గర్భజలాలు తగ్గే అవకాశం ఉందని ముందుగానే గుర్తించిన రైతులు పంటల విస్తీర్ణాన్ని తగ్గించుకున్నారు. 23 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 8 క్లష్టర్లలో 6వేలకు పైగా మంది రైతులు వరి సాగును దాదాపు 30శాతం తగ్గించుకోవడంతో సాగు విస్తీర్ణాన్ని 12వేల ఎకరాలకు తగ్గింది. పంట కాలం 120రోజులు కాగా ఇప్పటికి వెనక ముందు సాగుచేసిన రైతుల పంటలు 60–90 రోజులు దశలో ఉన్నాయి. చిరుపొట్ట దశలో, పాలు పట్టే దశలో ఉన్న పంటలకు సరిపడా నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి.

50శాతం బోర్లలో తగ్గిన నీళ్లు

మండలంలోని ఆయా గ్రామాల బౌగోళిక పరిస్థితుల ఆధారంగా చెరువులు, బావులు ఉన్న గ్రామాల్లో బోరుబావుల్లో నీటి లభ్యత 50శాతానికి పడిపోయింది. బావులు చెరువులు లేని గ్రామాల పరిధిలోని బోర్లల్లో నీరు సగానికి పైగా తగ్గి పంటలకు నీరందని దుస్థితి. దామరగిద్ద, ఉడ్మల్‌గిద్ద, వత్తుగుండ్ల, కంసాన్‌పల్లి, క్యాతన్‌పల్లి, సజనాపూర్, బాపన్‌పల్లి, కందెన్‌పల్లి, ఉల్లిగుండం తదితర గ్రామాలున్నాయి. కాన్‌కుర్తి లోకూర్తి నర్సాపూర్, విఠళపూర్ మొగుల్‌మడ్క తదితర గ్రామాల్లో నీటి మట్టం నిదానంగా తగ్గుముఖం పడుతుంది.

పంటలను కాపాడేందుకు కొత్త బోర్లు

వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు నీరందక ఎండిపోతాయన్న ఆందోళనతో కొత్తగా బోర్లు తవ్వించి పంటలను కాపాడేందుకు రైతులు వెనకాడటం లేదు. వందల సంఖ్యలో బోర్లు వేస్తున్న నీరు పడక అప్పుల పాలవుతున్నారు.

పంటను కాపాకుంటున్నాం



తనకు ఉన్న రెండు బోర్లలో మూడున్నర ఎకరాలు మరో ఇద్దరి రైతుల నుంచి 4ఎకరా లు కౌలుకు తీసుకొని వరి సాగు చేశాను. మొత్తం ఏడు ఎకరాల్లో వరిసాగు చేసిన ఇప్పటికే విత్తనాలు ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు ఇతర సాగు ఖర్చులకు కలిపి ఎకరాకు రూ. 20వేలు పెట్టుబడి పెట్టినం. తీరా నాటు పెట్టిన 40 రోజులకే బోర్లలో నీరు దగ్గి వరి మడులు పారడం లేదు.

– బర్ల కన్నప్ప, రైతు దామరగిద్ద

రెండు రోజులకు ఒక తడి అందిస్తున్నాం



తాను ఐదు ఎకరాల్లో వరి సాగు చేసిన మొత్తం మూడు బోర్లు ఉండగా ఓ బోరు ఎండిపోయింది. మిగిలిన రెండు బోర్లలోను నీరు తగ్గుతున్నాయి. పైపులు వేసి మడి మడికి రెండు రోజులకు ఓ తడి అందిస్తున్నాం. బోర్లలో నీరుతగ్గు ముఖం పట్టడంతో పంట చేతికొస్తుందోలేదోన్న భయం కల్గుతుంది.

– నగేష్, రైతు కందెన్‌పల్లి

అవగాహన కల్పించాం..



భూ గర్భజలాలు తగ్గే అవకాశం ఉందని రబీలో వరి సాగు విస్తీర్ణం తగ్గించుకొని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించాం. గత వర్షాకాలం కంటే పంట సాగు విస్తీర్ణం తగ్గింది. సాధారణ కంటే అధిక వర్షాలు కురియని కారణంగా భూ గర్భజలాలు తగ్గుతున్నాయి. దీంతో రైతులకు సాగు నీటి కొరత ఏర్పడింది.

– ప్రదీప్ కుమార్, ఎంఏఓ, దామరగిద్ద

‘ప్రజాదీవెన’ సభ వాల్‌పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట: పాలమూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సి.వంశీచందర్‌రెడ్డి చేపట్టనున్న న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా ప్రజా దీవెన సభ పోస్టర్ సోమవారం సీవీఆర్ భవన్‌లో పలువురు కాంగ్రెస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఈ నెల 6న సీఎం రేవంత్ పాలమూరు ప్రజా దీవెన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని నారాయణపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ జి.సుధాకర్, మండల అధ్యక్షుడు శివారెడ్డి, దామరగిద్ద మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ సలీం, సభ కో –ఆర్డినేటర్లు జనార్ధన్‌రెడ్డి, మహ్మద్ అరఫ్, కాంగ్రెస్ నాయకులు బోయ శరణప్ప, మహ్మద్‌ఖాజా, జనార్ధన్‌గౌడ్, శివకుమార్ పాల్గొన్నారు.

మరికల్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 6న నిర్వహించే ప్రజా దీవెన సభను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరిష్ అన్నారు. మండలంలోని సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా దీవెన పోస్టర్‌ను వారు విడుదల చేశారు. హరిష్, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, సత్యన్న, అంజిరెడ్డి, మల్లేష్, ఆంజనేయులు,గోవర్ధన్, రవి పాల్గొన్నారు.

జాతర పోస్టర్ విడుదల



నాగిరెడ్డిపల్లిలో జాతర పోస్టర్‌ను విడుదల చేస్తున్న గ్రామస్తులు

మద్దూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లిలో సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాల పోస్టర్‌ను సోమవారం గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, శివస్వాములు విడుదల చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని ఈ నెల 8న గణపతి హోమం, గాయిత్రి హోమం, 108 కలశపూజ, అన్నాభిషేకం, పల్లకి సేవా కార్యక్రమాలు, శివపార్వతుల కల్యాణం, 9న సత్యనారాయణ స్వామివత్రం, అన్నదానం, జాతర నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గోపాల్, కృష్ణ, గోపాల్‌గౌడ్, నర్సింహులుపాల్గొన్నారు.

రాంపూర్‌లో పీయూ విద్యార్థులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్లు

నర్వ: గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు పాలమూరు యూనివర్సిటీ ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు సోమవారం మండలంలోని రాంపూర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే క్యాంప్‌ను విజయవంతం చేసేందుకు గ్రామంలోని యువకులు, విద్యార్థులు బాగస్వాములై సహకరించాలని కోరారు. యూనివర్సిటీ సోషల్ వర్క్ డిపార్టుమెంట్ అధ్యాపక బృందం ప్రొపెసర్లు డా. బండి పర్వతాలు, డా.మాధురి, డా.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ అధ్యయనం ఉంటుందని వారు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజల జీవన పరిస్థితులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యా, ఆరోగ్యం, అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల సందర్శన, కులవృత్తులు, నిరుపేదల జీవనోపాధి, ఆర్థిక సర్వే, ఉపాధి పథకం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధ్యయనం చేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. వీరి బృందానికి గ్రామ పీయూఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థి మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, పవన్‌కుమార్‌రెడ్డి, వడ్డె శివకుమార్ సహకరిస్తామని తెలిపారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



సూచనలు ఇస్తున్న ఇన్‌చార్జి ఎంఈఓ

మాగనూర్: మండల కేంద్రంలోని సోమవారం జెడ్పీఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఇన్‌చార్జి ఎంఈఓ వెంకటయ్య సందర్శించారు. శిక్షణలో జరుగుతున్న అంశాలను పరిశీలించి 30రోజుల ప్రణాళికను చక్కగా అమలు పరిచి విజయవంతం చేయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహించి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో స్కూల్స్ కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింహులు, డీఆర్‌పీ నరేందర్, కాంప్లెక్స్ సెక్రటరీ రాములు, ఉపాధ్యాయులు తిరుపతి, శివరాజు, నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్, బలరాం, దీప, వెంకటయ్య, డెవిన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి పాదయాత్రగా శివస్వాములు



మాగనూర్: మండలంలోని సోమవారం ఆయా గ్రామాల శివస్వాములు ఇరుముడి కట్టుకొని శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. అంతకుముందు గ్రామంలోని శివాలయం వద్ద స్వాములు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టుకుని శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. శివరాత్రి నాటికి శ్రీశైలం చేరుకుంటామని భక్తులు తెలిపారు.

ఆర్‌ఐగా శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ



నారాయణపేట రూరల్: జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో నూతన రిజర్వ్ ఇన్స్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా ఎస్.శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన శేఖర్‌బాబు సీఏఆర్ అంబర్‌పేట ట్రైనింగ్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. నూతన ఆర్ఐ స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ యోగేష్‌గౌతంను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు.

బోధనలో మెళకువలు పాటించాలి



నారాయణపేట రూరల్ : శిక్షణలో నేర్చుకునే అంశాలను ప్రతీ ఉపాధ్యాయుడు తప్పకుండా తమ తరగతి గదిలో విద్యార్థుల వరకు చేర్చి సద్వినియోగం చేయాలని ఆర్‌పీ భాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు ఈ నెల మొదటి విడత కాంప్లెక్స్ సమావేశం సోమవారం కొల్లంపల్లి జెడ్పీ స్కూల్‌లో నిర్వహించారు. ఈమేరకు ఆర్‌పీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తప్పకుండా టీఎల్ఎంను ఉపయోగించాలని, టీచింగ్ డైరీని రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూయించాలని, హాజరుశాతం పెంచాలన్నారు.

విద్యార్థినులకు ప్యాడ్ల పంపిణీ

నర్వ: విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయిలో ఎదగాలని సీసీ కుంట ఎస్ఐ శేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గురుకుల పదో తరగతి విద్యార్థినులకు ప్యాడ్లు, పెన్నులను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో రామన్‌గౌడ్, ఎస్‌వీఎం పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, కేజీబీవీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం



పేటలో జెండావిష్కరిస్తున్న బీకేఎస్ నాయకులు



దామరగిద్దలో..

నారాయణపేట రూరల్ : భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సత్యనారాయణ చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు వెంకటప్ప ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి మాట్లాడారు.. రైతుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, పంటల సాగులో వ్యవసాయశాఖతో పాటు బీకేఎస్ అన్నదాతలకు తగిన సూచనలు, సలహాలు అందిస్తుందన్నారు. నక్కకిష్టప్ప, అనంత్‌రెడ్డి, బాలప్ప, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, విశ్వనాథ్‌రెడ్డి, మొగలప్ప, నాగరాజు, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని లింగారెడ్డిపల్లిలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆ సంఘం జిల్లా నాయకుడు మొగులప్ప సమక్షంలో రైతులు జెండా విష్కరణ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల పక్షాన బీకేఎస్ సంఘం నిరంతర పోరాటం చేస్తుందన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఎదురైన బీకేఎస్ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతి, విజయలక్ష్మి, చంద్రప్ప, సాయికుమార్, రాములు, వెంకటమ్మ, లక్ష్మమ్మ, సత్తెమ్మ, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని కొత్తపల్లిలో భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి భరతమాత, బలరాముడి చిత్రపటాలను పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కర్ని శ్రీనివాసు, లింగన్న, మాజీ సర్పంచ్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణపై అవగాహన



బాలల హక్కులపై అవగాహన కల్పిస్తున్న చైల్డ్ వెల్ఫేర్ శాఖ అధికారులు

మద్దూరు: బాలల రక్షణ, ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, చట్టాలపై సోమవారం మహిళా సమాఖ్య భవనంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మహిళ సంఘం అధ్యక్షులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ కరిష్మా మాట్లాడుతూ.. బాలల కోసం జిల్లా బాలల రక్షణ కేంద్రం నిరంతరం పనిచేస్తుందన్నారు. బాలలను దత్తత తీసుకోవడం, ఇవ్వడం తమ దృష్టికి తీసుకొస్తే నిబంధనలకు అనుసరించి ప్రభుత్వపరంగా జరిగే విధంగా చూస్తామన్నారు. తల్లీదండ్రులు లేని పిల్లలకు చదువుకు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉండకుండా నెల నెల సాయం అందజేస్తామన్నారు. బాలలకు ఏ సమస్య వచ్చిన 1098ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ నర్సింహులు, ఏపీఎం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జయరాములు

మద్దూరు: పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట ఏజెన్సీ మహిళలకు, ఉపాధ్యాయులకు ఎంపీడీఓ జయరాములు ఆదేశించారు. సోమవారం కొత్తపల్లి మండలంలోని భూనీడ్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. ఇప్పటి వరకు జరిగిన బోధన గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని నర్సరీని ఏపీఓ సిద్దేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. గ్రామంలో కూలీల సంఖ్యను పెంచాలని పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఎఫ్ఏ గోవర్ధన్‌రడ్డికి సూచించారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ.. అధికారులు సూచించిన విధంగా పనిచేస్తే ఎక్కువ కూలీ వస్తుందన్నారు.

పోలియో చుక్కలు విధిగా వేయించాలి



బాపన్‌పల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది



కృష్ణాలో పోలియో చుక్కలు వైద్యసిబ్బంది

దామరగిద్ద: తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలను విధిగా వేయించాలని పీహెచ్‌సీ వైద్యాధికారిణి స్ఫూర్తి అన్నారు. సోమవారం పోలియో చుక్కల పంపిణీలో భాగంగా బాపన్‌పల్లి, దామరగిద్ద తదితర గ్రామాల్లో పోలియో చుక్కల పంపిణీని పరిశీలించారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు విధిగా వేయించాలని కోరారు. అన్ని గ్రామాల్లో 90శాతం పైగా పోలియో చుక్కలు పూర్తయినట్లు డాక్టర్ తెలిపారు. ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కృష్ణా: పోలియో మహమ్మారిని తరిమివేయాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ విరోజ అన్నారు. సోమవారం మండలంలోని కున్సి సబ్‌సెంటర్ పరిధిలో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని పీహెచ్‌సీ పరిధిలోని మండల వైద్యాధికారిణి విరోజ ఆధ్వర్యంలో పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 0–5 ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పల్స్‌పోలియో చుక్కలు వేయించుకోవాలని సూచించారు. మంగళవారం మిగిలిన వారిని గుర్తించి పూర్తిస్థాయిలో పోలియో చుక్కలు వేయించాలన్నారు. అనంతరం ఆమె పీహెచ్‌సీలోని సబ్ సెంటర్లను తనిఖీ చేశారు. వైద్యసిబ్బంది మల్లికార్జున్, అజయ్‌రాజ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి



పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న సిబ్బంది

మాగనూర్: గాలికుంటు నివారణ టీకాలను పశుల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ వైద్యురాలు యశోద సూచించారు. సోమవారం మండల పరిధిలోని మందిపల్లి, గజ్జరందొడ్డి గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఆమె మాట్లాడుతూ.. పశువులకు ముందు జాగ్రత్త చర్యగా గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పశుసంపదకులు తప్పకుండా వారి వారి పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది వినయ్‌కుమార్, యశోద, లక్ష్మి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిశీలన



ఆత్మకూర్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజు

ఆత్మకూర్: ధరణిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, దరఖాస్తులను వేగవంగంగా పరిశీలిస్తున్నామని తహసీల్దార్ రాజు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ తొమ్మిది రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశాల మేరకు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భూ సమస్యలు, పేర్లల్లో తప్పులు, ఇతరత్రా దరఖాస్తులన్నింటిని పరిశీలించి నివేదిస్తామని తెలిపారు. మొత్తం 225 దరఖాస్తలకు గాను 18 దరఖాస్తులను పరిశీలించి కలెక్టర్ కార్యాలయానికి పంపించామని తెలిపారు. డీటీ చాణక్య, ఆర్ఐ జయమ్మ, జూనియర్ అసిస్టెంట్లు ప్రసాద్, వరుణ్ ఉన్నారు.

నటనలో ప్రావీణ్యం అవసరం

ఆత్మకూర్: బాలు ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రాణభయం–2 వెబ్ సీరీస్‌లో నటించేందుకు నూతన నటులకు అవకాశం కల్పిస్తున్నామని దర్శక, నిర్మాత మాస్టర్ బాలు అన్నారు. సోమవారం ఆత్మకూర్‌లో నటీ, నటులకు ఆడిషన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు యువత ఎంపికల్లో పాల్గొన్నారు. ఆసక్తి ఉన్న 16 నుంచి 45 ఏళ్ల వయస్సు ఉన్న వారు ఈ నెల 15 వరకు జరిగే ఆడిషన్స్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, వివరాలకు 98484 56391 సంప్రదించాలన్నారు.